షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 323  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 9 అక్టోబర్ 2024  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 323 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 9 October 2024 PAGES : 8 PRICE : 5/-

## జనసంద్రంలా తిరుమల...

- గరుడ సేవకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- అత్యంత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- నేడు ఎంతో విశిష్టమైన గరుడ సేవ
- మాడవీధుల్లోని 231 గ్యాలరీల్లో క్రిక్కిరిసిన జనం
- తిరుమల అంతటా భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసిన టీటీడీ



## సంపద సృష్టి అంటే ఇదేనా



- కొవ్వొత్తులకే రూ.23 కోట్లా..
- రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?
- బుడమేరు వరద సాయం లెక్కలపై వైసీపీ సెటైర్లు
- వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపిందని వైసీపీ తీవ్ర ఆరోపణలు
- విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లు ఖర్చు చేసిందని చెబుతున్నారని పేర్కొన్నారు
- విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శ





## కృత్రిమ నాడీ వ్యవస్థలతో మెషీన్ లెర్నింగ్

- భౌతికశాస్త్రంలో ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ ప్రైజ్
- ప్రతిష్ఠాత్మక నోబెల్ ప్రైజ్ గెలుచుకున్న హాప్ ఫీల్డ్, హింటన్
- మెషీన్ లెర్నింగ్ కు పునాది అనదగ్గ విధానాలను అభివృద్ధి చేసిన ఇద్దరు శాస్త్రవేత్తలు
- నోబెల్ ప్రైజ్ కింద రూ.9.23 కోట్ల నగదు బహుమతి

# రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహకారం

- ఇదే సహకారం భవిష్యత్తులోనూ ఉంటుందని ప్రధాని హామీ
- ఆర్థిక ఇబ్బందులను కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లా
- గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రధానికి తెలియజేశా
- ఢిల్లీ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు
- ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- రెండ్రోజుల పాటు సాగిన పర్యటన
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ
- స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నాం అని ప్రధాని మోదీకి వివరించా
- రాష్ట్రంలో నిర్మించాల్సిన జాతీయ రహదారుల జాబితాను కూడా ప్రధానికి అందించా



ఢిల్లీ

సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. అనంతరం, ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరించానని చంద్రబాబు వెల్లడించారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి, రాష్ట్రం ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుందో వివరించానని, అదే సమయంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఇవే అంశాలను ఆయనకు గతంలోనే చెప్పానని, తాజాగా మరోసారి వివరించానని తెలిపారు. పథకాలను ఉపయోగించుకోకపోవడం, కేంద్రం పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ లు విడుదల చేయకపోవడం, కేంద్రం ఇచ్చిన నిధులను వేరే

- మిగతా3లో



## హస్తినలో బీజీగా సీఎం బాబు

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రి కుమారస్వామి
- ఢిల్లీలో కొనసాగుతున్న ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- ఇవాళ నితిన్ గడ్కరీని కలిసిన చంద్రబాబు
- అనంతరం కుమారస్వామితో కీలక సమావేశం
- విశాఖ ఉక్కు పరిశ్రమపై చర్చ



## రాజస్థాన్ సీఎంతో ఫోన్‌లో మాట్లాడిన ఏపీ సీఎం

- రాజస్థాన్ లో రోడ్డు ప్రమాదానికి గురైన న్యాయవాదులు ప్రయాణిస్తున్న బస్సు
- సీఎం భజన్ లాల్ శర్మకు చంద్రబాబు ఫోన్

అమరావతి

రాజస్థాన్ ముఖ్యమంత్రి బజన్ లాల్ శర్మతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ నుంచి వెళ్లిన న్యాయవాదుల బృందం బస్సు రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ప్రమాద ఘటనపై ఆ రాష్ట్ర సీఎంతో చంద్రబాబు మాట్లాడారు. బాధితులకు అవసరమైన సాయం అందిచాలని సీఎం కోరారు. ప్రమాదంలో విజయవాడకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి జోత్స్న మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై రాజస్థాన్ సీఎంతో మాట్లాడి ప్రమాద బాధితులకు మెరుగైన సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. అడ్వకేట్లు తిరిగి ఇంటికి రావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రాజస్థాన్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతిచెందడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యం పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం

- మిగతా3లో

## ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు

- మనోహర్ లాల్ ఖట్టర్
- రాష్ట్రానికి ఎంతో చేసిన బీజేపీకి ప్రజలు హ్యాట్రిక్ ఇచ్చారన్న ఖట్టర్
- మోదీ పాలసీలు హర్యానా ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపాయని వ్యాఖ్య
- కాబోయే సీఎం ఎవరనే విషయాన్ని పార్లమెంటరీ బోర్డు చూసుకుంటుందన్న ఖట్టర్





## ఒమరే జమ్ము కశ్మీర్ సీఎం

- నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ – కాంగ్రెస్ కూటమి హవా
- 90 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు గానూ ఎన్సీ కూటమి స్పష్టమైన ఆధిక్యం
- ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా చేసిన విషయం తెలిసిందే
- నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా

## నిందితుడికి శిక్ష పడేలా కఠిన చర్యలు

- ఈ అఘాయిత్యం చాలా బాధ కలిగించింది
- బాలికపై అత్యాచారం.. తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్..
- స్థానికులు లేకుంటే నిందితుడు తప్పించుకునేందుకు ఆస్కారం ఉండేదని
- ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలి
- బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు



కాకినాడ

పిఠాపురంలో బాలికపై అత్యాచారం ఘటనను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. పట్టణానికి చెందిన బాలికకు మద్యం తాగించి మరీ అత్యాచారం చేశారని తెలిసి తీవ్ర మనోవేదనకు గురైనట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. మాధవపురం చెత్త డంపింగ్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పవన్ చెప్పారు. ఈ అఘాయిత్యం చాలా బాధ కలిగించిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచార సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు. వారి ద్వారానే ఘటన

- మిగతా3లో

# సంపద సృష్టి అంటే ఇదేనా

ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు బుడమేరు వరదలు అలజడి సృష్టిస్తున్నాయి. వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపిందని వైసీపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమర్శిస్తున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లు ఖర్చు చేసిందని చెబుతున్నారని పేర్కొన్నారు. వరదల పేరు చెప్పి వందల కోట్లు కొట్టేస్తారా? సంపద సృష్టి అంటే ఇదేనా అని ఏపీ సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు. మరీ ఇంత టాలెంటెడ్‌గా ఉన్నారంటే అని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇంతలా ఉమ్మేస్తున్నా మీకు సిగ్గులేదా అని ప్రశ్నించారు.

విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది. విరాళాల రూపంలో వచ్చిన డబ్బుతో జల్సాలు చేశారని.. ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది. ఆహార సరఫరాకు రూ.368.18 కోట్లు, మంచి నీటి ప్యాకెట్లకు రూ.26.8కోట్లు, వైద్య సహాయానికి రూ.2.8 కోట్లు, నిత్యవసర వస్తువులకు రూ.61.28కోట్లు, కొవ్వొత్తులకు రూ.23.07కోట్లు ఖర్చు చేసినట్లు టీడీపీ లెక్కలు చెబుతున్నారని మండిపడింది. అసలు కొవ్వొత్తులకే రూ.23 కోట్లు ఖర్చు చేయడమేంటని.. రాష్ట్రం మొత్తం దీపావళి పండుగ ఏమైనా చేశారా? ఏంటి ఈ అరాచకమని చంద్రబాబు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. వరదల్లో 412 డ్రోన్ల ద్వారా పాల ప్యాకెట్లు పంచామని కూటమి ప్రభుత్వం చెబుతోందని.. అసలు విజయవాడలో 412 డ్రోన్లు ఉన్నాయా? అని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ అద్దె డ్రోన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. దాతల విరాళాల్ని జేబులో వేసుకుని బాధితులకు భారీగా ఖర్చు పెట్టినట్లుగా దొంగ లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ వరదసాయం అందకపోవడంతో విజయవాడలోని కలెక్టరేట్ చుట్టూ నిత్యం వేలాది మంది బాధితులు తిరుగుతున్నారని తెలిపారు. అయినా కూటమి నేతలకు ఇదేం బుద్ధి అని.. విరాళాల్ని కూడా వదలరా? అని మండిపడ్డారు.



# రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహకారం

-మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాల కోసం మళ్లించడం వంటి గత ప్రభుత్వ చర్యలను ప్రధానికి తెలియజేశానని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు తొలి దశ కింద రూ.12,500 కోట్లను క్లియర్ చేసినందుకు, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశాను అని వెల్లడించారు. అమరావతికి తొలి దశ కింద రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు ముందుకొచ్చిందని, వచ్చే డిసెంబరు నుంచి అన్ని పనులు ప్రారంభమవుతాయని అన్నారు.

రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని ఎక్కడికక్కడ సరిదిద్దుకుంటూనే, స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నాం అని ప్రధాని మోదీకి వివరించానని తెలిపారు. రాష్ట్రంలో నిర్మించాల్సిన జాతీయ రహదారుల జాబితాను కూడా ప్రధానికి అందించానని, వాటిని సకాలంలో పూర్తి చేయాలని కోరానని వెల్లడించారు. ఇంకా పలు అంశాలపై ప్రధాని మోదీకి స్పష్టత ఇచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. చాలావరకు ప్రధాని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇదే సహకారం భవిష్యత్తులోనూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారని, వారికి ధన్యవాదాలు తెలియజేశానని వివరించారు.



ప్రధానితో సమావేశం తర్వాత కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశానని, ఆయనతో పలు విషయాలు కూలంకషంగా చర్చించానని చంద్రబాబు వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ అంశాన్ని ఆయనతో చర్చించానని, గత ప్రభుత్వం భూమి ఇవ్వలేకపోయిన విషయాన్ని, తాము అధికారంలోకి వచ్చాక భూమి కేటీయించిన అంశాన్ని ప్రస్తావించానని తెలిపారు. ఇక, ఇతర కేంద్ర మంత్రులు కూడా తమ పరిధిలో ఏపీ ప్రయోజనాల పట్ల సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరించారు.

# టార్గెట్ పెద్దిరెడ్డి...

**తిరుపతి :** వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డిని తొక్కేయాలని చంద్రబాబు భావిస్తున్నారా?పొలిటికల్ గా దెబ్బ తీయాలని గట్టి ఆలోచన చేస్తున్నారా? ఎట్టి పరిస్థితుల్లో పుంగనూరులో ఆ కుటుంబం గెలవకూడదని నిర్ణయానికి వచ్చారా?అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా పెద్దిరెడ్డి కి చెప్పాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ఆదివారం హైదరాబాదులో చంద్రబాబుతో కిరణ్ కుమార్ రెడ్డి గంట పాటు సమావేశమయ్యారు.చాలా లోతుగా చర్చించినట్లు తెలుస్తోంది. పెద్దిరెడ్డి హవా గత ఐదేళు ్లగా నడిచింది.పెద్దిరెడ్డి తీరుతో ఇటు చంద్రబాబు,అటు కిరణ్ కుమార్ రెడ్డి కూడా అసౌకర్యానికి గురయ్యారు.చాలా రకాల ఇబ్బందులు పడ్డారు. ఆ ఇద్దరు నేతల రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేయడానికి పెద్దిరెడ్డి ప్రయత్నించారు.అందుకే ఇప్పుడు ఆ ఇద్దరు నేతలు వ్యూహాత్మకంగా చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిడిపి ఎమ్మెల్యేగా కిరణ్ సోదరుడు ఉన్నారు.ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్నారు కిరణ్ కుమార్ రెడ్డి. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు.ఓటమి అంచుకు తీసుకువచ్చారు.అటు



పుంగనూరులో సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వల్ప ఓట్లతో గట్టెక్కగలిగారు.అయితే వచ్చే ఎన్నికల నాటికి పెద్దిరెడ్డి పేరు వినిపించకుండా చేయాలని చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకే కిరణ్ కుమార్ రెడ్డితో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. తాజాగా కిరణ్ చర్యలు చూస్తుంటే టిడిపి వైపు చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ కార్యకర్తల్లో అంతగా పాల్గొనడం లేదు కిరణ్.అదే సమయంలో టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.చంద్రబాబు పాలనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన టిడిపికి చేరువ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ తరుణంలోనే ఆయన చంద్రబాబుతో భేటీ కావడం ఈ అనుమానాలకు బలం పెంచుతోంది. బిజెపి రాష్ట్ర పగ్గాలు కిరణ్ కు అప్పగిస్తారని ప్రచారం సాగింది. తెలంగాణతో పాటు ఏపీ అధ్యక్ష పదవులను ప్రకటిస్తారని.. ఈ మేరకు కిరణ్ పేరు ఖరారు చేసినట్లు తెగ ప్రచారం నడిచింది.అయితే ఇప్పుడు బిజెపి నుంచి టిడిపిలో చేరితే.. తరచూ పార్టీలు మారుతారన్న అపవాదు ఆయనపై ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే సోదరుడుటిడిపి ఎమ్మెల్యేగా ఉన్నారు.చిత్తూరు జిల్లాలో చంద్రబాబు ఆయనకు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. అయితే ఇప్పుడు కిరణ్ చంద్రబాబుని ఎందుకు కలిశారా? అన్నది ప్రశ్న. ప్రతిష్టాత్మకమైన టిటిడి చైర్మన్ పదవి కోసమని కూడా ప్రచారం సాగుతోంది. మరోవైపు రాజ్యసభ పదవి అడిగినట్లు కూడా టాక్ నడుస్తోంది. ఎందుకంటే ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికవ్వాలంటే చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందే. అందుకే చంద్రబాబును కలిసి తన రాజకీయ భవిష్యత్తు గురించి చర్చించారని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పార్టీకి దూరంగా పత్తిపాటి

**గుంటూరు :** ఏపీలో కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేల వ్యవహార శైలి హై కమాండ్ కు తలనొప్పిగా మారుతోంది. కూటమి అధికారంలోకి వచ్చినప్పుడే చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారాన్ని అప్పగించారని.. వైసిపి ప్రజాప్రతినిధుల చర్యలకు విసిగి వేశారి మిమ్మల్ని గెలిపించారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాక్షేత్రం లో ఉన్నప్పుడు చాలా రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అయితే ఇలా కొద్దిరోజులకే ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఒక ఎమ్మెల్యే లైంగిక వేధింపుల ఆరోపణలకు గురయ్యారు. దీంతో పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. మరొకరు వివాదాస్పద ప్రవర్తనతో పార్టీ క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారు. తన పనితీరును మార్చుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రతిపాటి పుల్లారావు ఇప్పుడు పార్టీలో యాక్టివ్ గా లేకపోవడం కొత్త చర్చకు దారితీస్తోంది. గత నెలలో ఆయన భార్య వెంకాయమ్మ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వివాదాస్పదంగా మారాయి. ఏకంగా పోలీస్ సిబ్బంది జన్మదిన కేకు కట్ చేయడంలో పాల్గొన్నారు. దీంతో ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. స్వయంగా చంద్రబాబు ఎదుట హాజరైన ప్రత్తిపాటి పుల్లారావు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అది యాదృచ్ఛికంగా జరిగిన ఘటనగా చెప్పుకొచ్చారు. మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని చెప్పుకొచ్చారు. దీంతో వివాదం సద్దుమణిగింది. కానీ అటు తరువాత పార్టీ కార్యక్రమాల్లో ప్రతి పార్టీ పుల్లారావు యాక్టివ్ తగ్గించారు. దీంతో రకరకాల చర్చ ప్రారంభం అయ్యింది. ఆయన అలకబూనారా? అసంతృప్తికి గురయ్యారా? అన్నది తెలియాల్సి ఉంది.ప్రత్తిపాటి పుల్లారావు పార్టీలో సీనియర్. 2014 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.దీంతో చంద్రబాబు క్యాబినెట్లో పుల్లారావు కు చోటు దక్కింది. ఆ ఐదేళ్లపాటు పార్టీతో పాటు ప్రభుత్వంలో క్రియాశీలకంగా వ్యవహరించారు ఆయన. కానీ 2019 ఎన్నికల్లో అదే చిలకలూరిపేట నుంచి పోటీ చేసి.. విడదల రజిని చేతిలో ఓడిపోయారు. ఓడిపోయిన తర్వాత నియోజకవర్గంలో పార్టీని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇటువంటి సమయంలో చంద్రబాబు పిలిచి బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చారు. గెలిచిన పుల్లారావు మంత్రి పదవి ఆశించారు.

## జనసంద్రంలా తిరుమల...

తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇవాళ ఎంతో విశిష్టమైన గరుడ సేవ జరుగుతోంది. తిరుమల వెంకన్న మలయప్పస్వామి రూపంలో గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఎంతో ప్రాముఖ్యత ఉన్న గరుడ వాహన సేవను ప్రత్యక్షంగా వీక్షించి, తరించేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దాంతో తిరుమాడ వీధులు ఇసుకేస్తే రాలనంతగా భక్త జనసంద్రాన్ని తలపిస్తున్నాయి. మాడవీధుల్లో ఏర్పాటు చేసిన 231 గ్యాలరీలు భక్తులతో క్రిక్కిరిసిపోయాయి. గరుడ వాహన సేవను భక్తులందరూ వీక్షించేందుకు వీలుగా ,టీటీడీ తిరుమల అంతటా భారీ ఎలక్ట్రానిక్ తెరలను ఏర్పాటు చేసింది. గోవింద నామ స్మరణతో తిరుమల కొండ మార్మోగుతోంది.

## నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వెలుగులోకి వచ్చిందన్నారు. లేకుంటే నిందితుడు తప్పించుకునేందుకు ఆస్కారం ఉండేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, అతణ్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్థానిక జనసేన నాయకులు సైతం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు.

అసలేం జరిగిందంటే..

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్టువర్టుపురం ప్రాంతంలో ఓ బాలిక సోమవారం మధ్యాహ్నం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. అయితే అదే సమయంలో అటుగా వచ్చిన ఓ మహిళ, మరో వ్యక్తి ఆమె వద్దకు వచ్చి ఆటో ఆపారు. కాగితం చూపిస్తూ అడ్రస్ చెప్పాలంటూ కోరారు. అనంతరం బాలిక ముఖంపై మత్తు మందు స్ప్రే చేశారు. ఆమె స్పృహ తప్పి పడిపోగానే వెంటనే ఆటోలో ఎక్కించుకుని పట్టణ శివారు మాధవపురం డంపింగ్ యార్డుకు తీసుకెళ్లారు. మెలకువ వచ్చిన బాలికకు బలవంతంగా మద్యం తాగించారు. అనంతరం ఆ వ్యక్తి చిన్నారిపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక అపస్మారక స్థితికి వెళ్లిపోయింది. చిన్నారి అపస్మారక స్థితికి చేరుకోగానే భయపడిన నిందితులిద్దరూ బాలికను ఆటోలో ఎక్కించే ప్రయత్నం చేశారు. అయితే డంపింగ్ యార్డు వద్దకు వచ్చిన ఓ మహిళ ఈ దారుణ ఘటనను చూసింది. అనుమానం వచ్చి వారిని పలు ప్రశ్నలు అడిగింది. అనంతరం స్థానికులకు సమాచారం ఇచ్చింది. వెంటనే వచ్చిన పలువురు యువకులు ఇద్దరినీ పట్టుకున్నారు. అందరూ కలిసి పోలీసులకు సమాచారం అందించారు. బాలికను గుర్తుపట్టిన కొంతమంది చిన్నారి కుటుంబసభ్యులకు సమాచారం చేరవేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. బాధితురాలిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే దారుణానికి పాల్పడిన కామాంధుడు ఓ పార్టీకి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది.

## ఏయూలో కలకలం..

## ర్యాగింగ్‌లో టీడీపీ నాయకుల కుమారులు



**అమరావతి :** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఏపీ ప్రభుత్వ పాలకులపై ట్విట్టర్ వేదిక ద్వారాఆరోపణల పరంపరను వేగవంతం చేశారు. ఆంధ్రయూనివర్శిటీలో కొంతకాలంగా లేని ర్యాగింగ్ రక్కసి మళ్లీ పురుడు పోసుకుందని మంగళవారం మరోసారి ట్విట్టర్ లో ఆరోపించారు. ర్యాగింగ్‌లో టీడీపీ నాయకుల కుమారులు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. హాస్టల్ రూమ్స్ లో అసభ్యకరంగా డ్యాన్సులు చేయాలంటూ ఫస్టియర్ విద్యార్థినులపై దురుసుగా ప్రవర్తిస్తూ కొంతమంది సీనియర్లు ఇబ్బంది పెట్టి వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో కూడా పెట్టారని ఆయన ఆరోపించారు. మాకు డ్యాన్స్ రాదని చెబితే.. అబ్బాయిల దగ్గరకు వెళ్లి నేర్చుకుని రమ్మని సీనియర్లు ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. స్పందించిన కాలేజీ యాజమాన్యం క్రమశిక్షణ చర్యల్లో భాగంగా 10 మంది విద్యార్థినులను 15 రోజుల పాటు సస్పెండ్ చేసిందని వెల్లడించారు. బాధిత విద్యార్థినిల తల్లిదండ్రుల మనోవేదన అర్థం చేసుకోవాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వం నిద్రపోతుందా? అంటూ ప్రశ్నించారు. ఇదివరకు ఉన్న వైస్ చాన్స్‌లర్ , ఇక్కడే కదా కుల సభలు, రూల్స్ కి వ్యతిరేకంగా రాజకీయ సభలు నిర్వహించిందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపల్‌కు , వైస్‌చాన్స్‌లర్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థిని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.

## రాజస్థాన్ సీఎంతో ఫోన్‌లో మాట్లాడిన ఏపీ సీఎం

-మొదటిపేజీ తరువాయి

అందించాలని తన కార్యాలయ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**లోకేష్ స్పందన..**

అలాగే విజయవాడ బారు అసోసియేషన్ సభ్యుల రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. “మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గొల్లపల్లి జ్యోత్స్న రాజస్థాన్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరం. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్ గారు, న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను” అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. బెజవాడ బార్ అసోసియేషన్ నిర్వహించిన టూర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌కు వెళ్ళే మార్గంలో వీరు ప్రయాణించిన బస్సుకు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రముఖ న్యాయవాది, అఖిల భారత లాయర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో పాటు మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి స్థానిక అధికారులు తరలించారు. ఈ ప్రమాదంలోసుంకర రాజేంద్ర ప్రసాద్‌కు కంటి మీద గాయాలు అయ్యాయి.

## హస్తినలో బిజీగా సీఎం బాబు

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇవాళ చంద్రబాబు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల అభివృద్ధి తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశం అనంతరం, ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక నివాసానికి కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి వచ్చారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ (స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్)లో విలీనం చేయడంపై చంద్రబాబు, కుమారస్వామి మధ్య కీలక చర్చ జరిగింది. సెయిల్ లో విలీనం అనంతరం విశాఖ ఉక్కు పరిశ్రమ పరిస్థితి, కార్మికుల స్థితిగతులు మెరుగవ్వాలనే విషయాన్ని చంద్రబాబు కేంద్రమంత్రి కుమారస్వామికి స్పష్టం చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# దామచర్ల సత్యకు అభినందనలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు, బీద రవిచంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

ఏపీ మ్యారేజ్ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యకు మంత్రి అచ్చెన్నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అభినందనలు తెలిపారు. మంగళవారం అచ్చెన్నాయుడుని విజయవాడలోని ఆయన నివాసంలో దామచర్ల సత్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా నియామకమైన సత్యను ఆయన అభినందించారు. అనంతరం అచ్చన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయనే దానికి దామచర్ల సత్య ఒక ఉదాహరణ అని అన్నారు. సత్యకు ఏ బాధ్యతలు అప్పగించినా సమర్ధవంతంగా నిర్వర్తి ఇస్తాడని అన్నారు. చిన్న వయసులోనే చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. సత్య భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అచ్చెన్నాయుడు, బీద రవిచంద్ర ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# వెలిగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలి

**ముంపు గ్రామాలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలి**
**వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి**
**సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 8)

నిరంతరం కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి ఏకైక పరిష్కార మార్గమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు తక్షణమే రూ.2 వేల కోట్లు వచ్చే బడ్జెట్లో కేటాయించాలని, అలాగే ఈ ప్రాంత ప్రజల పరిపాలన సౌలభ్యం దృష్ట్యా మార్కాపురం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశానికి ఆశాకిరణమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో అఖిలపక్ష ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా పార్టీ కార్యదర్శి ఎం ఎల్ నారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కె రామకృష్ణ మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి,నిరాదరణకు గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి వెలిగొండ ప్రాజెక్టే శరణ్యమని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ నేటికీ పనులు పూర్తి కాలేదంటే ఈ ప్రాంతం పట్ల పాలకవర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ నాయకులు స్వర్గీయ గుజ్జుల యలమందరెడ్డి, పూల సుబ్బయ్య, సానికొమ్ము కాశిరెడ్డి, రావుల చెంచయ్య తదితర నాయకుల ఆధ్వర్యంలో అనేక దశాబ్దాల పోరాటాల ఫలితమే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి చేరువ అయిందని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన 11 ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాల్సిన పాలకవర్గాలు వారికి ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా మరోవైపు వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొంతమేరకు పురోగమనములో పయనించాయని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 32 మండలాలలో 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి పైగా త్రాగునీరు అందుతుందని అన్నారు. దేశంలోనే అతి తక్కువ నిధులతో ఇన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ఎక్కడా లేదని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ (తరువాయి 4లో...)

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 8)

స్వర్ణాంధ్ర 2047 ఎపి విజన్ అజెండాతో రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పన లో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో మంత్రి, ఎమ్మెల్యేలతో వర్క్ షాప్ నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ్రఏ2047 విజన్ ను అభివృద్ధి చేసేందుకు సమగ్ర కసరత్తు చేపట్టిందన్నారు. ప్రధాన మంత్రి చెప్పినట్లుగా 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అయ్యే నాటికి భారత దేశం పూర్తిగా అభివృద్ధి చెంది ఉండాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ పేరుతో అన్నీ రంగాలను అభివృద్ధి చేసేలా 2047 కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుచున్నదన్నారు. అందులోభాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర ద్వారా ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడం, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా రూపు మాపాలని, ప్రజల జీవన ప్రాణాలు పెరగాలి, తలసరి ఆదాయం పెరగాలాన్న లక్ష్యంతో ముందుకు పోతున్నారన్నారు. ముందుగా ప్రైమరీ సెక్టార్ ను మరింతగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో వారున్నారన్నారు. వ్యవసాయ దాని అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆనాడు అనంతపురం జిల్లా కరువు ప్రాంతంగా వుండేదని, 2014-19 సంవతరాల కాలంలో ఆనాడు (తరువాయి 4లో...)

# గ్రామ సభల్లో గుర్తించిన పనులన్నింటినీ పల్లె పండుగ లో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

గ్రామసభలలో గుర్తించిన పనులన్నింటినీ వచ్చేవారం 'పల్లె పండుగ' కార్యక్రమంలో పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ మంగళవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం భవనం నుంచి ఆమె పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపట్టే పనుల వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. 972 పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని, 928 పనులకు సాంకేతిక అనుమతులు లభించాయని చెప్పారు. పెండింగ్‌లో (తరువాయి 4లో...)




## ఉత్తరక్రియలు

సౌమ్యశీలి, సహనశీలి, స్నేహశీలి
ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన దానశీలి
మాగుంట ఇంటి దీపం, మా పెద్ద దిక్కు
స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి గారి సతీమణి

**శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు**

మాజీ పార్లమెంటు సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు
సెప్టెంబర్ 25, 2024న స్వర్గస్తురాలైనారు.
వారి దివ్య ఆత్మ శాంతికై ప్రార్థిస్తూ...

సుమాలిని - శివకుమార్‌రెడ్డి
మమతారెడ్డి
అనన్య - అనిష్
దీప్తి - గౌతమ్‌రెడ్డి
స్వాతి - కిరణ్‌రెడ్డి

గీతాలత - శ్రీనివాసులురెడ్డి
స్నేహలతారెడ్డి
సుహాసిని - మధుసూధన్‌రెడ్డి
చందన - రాఘవ్‌రెడ్డి
నిఖిల్

జననం : 27.07.1947
నిర్యాణం : 25.09.2024

మాగుంట సుబ్బరామ్‌రెడ్డి
మరియు మాగుంట కుటుంబం

**పెద్ద కర్మ : తేది 09.10.2024 బుధవారం ఉదయం 11.30 గంటలకు నెల్లూరు, సరస్వతీనగర్‌లోని 'మాగుంట నివాసం' నందు జరుగును.**

# వెలిగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలి





పనులు పూర్తిచేయాలని, నిర్వాసితులను ఆదుకోవాలని, అలాగే వెనుకబడిన మార్కాపురాన్ని జిల్లా చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం దసరా ఉత్సవాల అనంతరం మంత్రులను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే సంస్థలు పరిష్కారమవుతాయని కావున భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

అనాదిగా ప్రకాశం జిల్లా అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబాటు తనానికి గురవుతూ వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చెందకుండా జిల్లా ఏ విధంగా పురోగతి సాధిస్తుందని ఆయన ప్రశ్నించారు. గత పాలకవర్గాలు దొనకొండ



ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పడమే తప్ప, ఎక్కడ కూడా అమలకు నోచుకోలేదని ఆయన విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రూ. 2,000 కోట్ల నిధులను కేటాయించాలని కోరుతూ ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రాలలో రెవెన్యూ కార్యాలయాలలో, ఆయా నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయాలని, అలాగే నవంబర్ 18 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముంపు గ్రామాల బాధితులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగిందని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతున్నాయని, దీంతో ఫ్లోరైడ్ వాటర్ ను అనివార్యంగా ప్రజలు తగాల్సిన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టీవీఎన్ స్వామి మాట్లాడుతూ పార్టీలకు, వర్గాలకు రహితంగా వెలిగొండ ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేయాలని ప్రజలను కోరారు. పశ్చిమ ప్రకాశంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో జీవనోపాధి కోసం ఈ ప్రాంతం నుండి ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు కూలీలు పెద్ద ఎత్తున వలసలు వెళుతుంటారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె. సైదా, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వి సుదర్శన్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, జిల్లా సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, కెవి కృష్ణ గౌడ్, పట్టణ సిపిఐ నాయకులు ఎస్కె ఖాసిం, సిహెచ్. పెద్దన్న, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, ఉదయగిరి ఏరియా సిపిఐ నాయకులు మాలకొండ రెడ్డి డాక్టర్ శ్యాం ప్రసాద్, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె అబ్దుల్ రజాక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు డీకేఎం రఫీ, పూల సుబ్బయ్య కాలనీ శాఖ కార్యదర్శి డి అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో గుర్తించిన పనులన్నింటినీ పల్లె పండుగ లో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి




ఉన్న ప్రతిపాదనలకు కూడా సాంకేతిక అనుమతులు లభిస్తే వాటినీ చేపడుతామని తెలిపారు. నిర్మాణ పనులు చేపట్టడానికి ఇసుక పరంగా సమస్యలు లేవని, సిమెంటు సరఫరా సకాలంలో జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తే జనవరి నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యేలా చూస్తామని కలెక్టర్ చెప్పారు. పనులన్నీ చేపట్టడానికి సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని ఆమె వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ ఉషారాణి, జెడ్పి సీఈవో చిరంజీవి, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్ కలసిన దళిత బహుజన భీమ్ సేన**




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 8)**

మాచర్ల మున్సిపల్ పరిధిలో నీటి సమస్యను పరిష్కరించాలని, అదే విధంగా పట్టణ పరిధిలో పేదలకు ఏ సమస్యలు ఉన్న సమస్యలు గుర్తించి ఆ సమస్యలు పరిష్కారం చేసి ప్రజలకు సేవలు అందించాలని, పారిశుధ్య కార్మికులను పెంచాలని దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి కోరారు. అనంతరం కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డప్పు, జానపద కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆదిరాల ఆదాము, మెస్సియా పాస్టర్ ఫెలోషిప్ మాచర్ల మండల ప్రెసిడెంట్ పొన్నాల ప్రవీణ్ కుమార్, ఏఐకెఎఫ్ రాష్ట్ర రైతు సంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావులు ఉన్నారు.

## వాకాటి నారాయణరెడ్డి కి బెదిరింపు కాల్స్ రూ.15 కోట్లు డిమాండ్

**వేదయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)**

పారిశ్రామికవేత్త, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి నేత, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు చెందిన వ్యక్తి వాకాటి నారాయణరెడ్డికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ముంబై బ్రాంచ్ క్రైమ్ సిబిఐ అధికారులంటూ ఫోన్ చేశారు. కాగా వాకా నారాయణరెడ్డి మీద ఇదివరకు కేసులు ఉన్నాయి. బ్యాంకులను మోసం చేశారన్న అభియోగం మీద తన మీద కేసులు పెట్టారు. దాన్ని ఆసరాగా తీసుకుని కొంతమంది ఆయనకు ఫోన్ చేసి మీ కేసులు కొట్టేయాలంటే 15 కోట్లు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఇది ఏదో నకిలీ ఫోన్లోనే అని తెలుసుకున్న వాకాటి వేదయపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగింది. కాగా ఒక రాజకీయ నాయకుడికి నేరుగా తాము సిబిఐ అధికారులని ఫోన్ చేయుట నెల్లూరు జిల్లాలోని సంచలన కలిగించింది. ఇప్పటివరకు ఎంత మాత్రం ధైర్యంగా ఎవరికి ఫోన్ చేయలేదని జిల్లాలో రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి















ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఉద్యాన పంటల ప్రోత్సాహకం వలన నేడు అనంతపురం జిల్లా మంచి ఆదాయంతో సస్యశ్యామలంగా వుందన్నారు. ప్రతి ఒక్క ప్రాంతాన్ని మండల యూనిట్‌గా అభివృద్ధి పథంలో నడిపించేలా ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు, అలాగే యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తూ యువత సేవలను సమర్ధవంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. స్కిల్ సెన్సెస్ కూడా చేపడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఫార్మా రంగాన్ని ముందుకు తీసుకువచ్చేందుకు అలాగే జిల్లాలో గ్రానైట్ రంగానికి మరింతగా ప్రోత్సాహం కల్పించేలా ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వ్యవసాయ దాని అనుబంధ రంగాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. వెలుగొండ ప్రాజెక్ట్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లా ఏర్పాటు వెనుకబడిన ప్రాంతాలతో ఏర్పడటం జరిగిందని, జిల్లాలో వీలైనంత వరకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలను చేపట్టి సమర్ధవంతంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టేలా ప్రణాళికలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. మార్కాపురం మెడికల్ కళాశాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలో ప్రారంభించుకొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దొనకొండ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో భూ సమస్యల పై దృష్టి సారించడం జరిగిందని, అందులో భాగంగా త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రకాశం జిల్లాను 2047 నాటికి స్వర్ణ ప్రకాశంగా ముందుకు తీసుకెళ్ళేందుకు జిల్లాలో వ్యవసాయ, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుచున్నదని, ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. విద్య, యువతకు ఉపాధి, పారిశ్రామిక రంగం అభివృద్ధి, జిల్లాలో వున్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. స్వర్ణాంధ్ర 2047



లక్ష్య సాధనకు భవిష్యత్ తరాలకోసం అధికారులు కృషిచేయాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీని రాష్ట్రంలో తయారు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాకు సంబంధించి విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేయడానికి శాఖల వారిగా రెండు నెలల నుండి ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఎలా తయారు చేయాలి అన్న విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మన జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై అన్నీ రంగాల ప్రజలను భాగస్వాములు చేసి అందరి సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా నేడు ప్రజా ప్రతినిధులను ఈ విజన్ డాక్యుమెంటరీ తయారీలో భాగస్వాములను చేసి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2047 విజన్ సాకారమవ్వాలంటే, వ్యూహాత్మక దృష్టి సారించాల్సిన కొన్ని రంగాలను ఇక్కడ గుర్తించడమైనది. వ్యవసాయ దాని అనుబంధ రంగాలు, విద్య మరియు నైపుణ్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, సుస్థిరత, వాతావరణ సమతుల్యత, ఆర్థికాభివృద్ధి, అత్యాధునిక తయారీరంగం, లాజిస్టిక్స్, నాలెడ్జ్ ఎకానమీ పై ప్రత్యేక దృష్టి సారించేలా ఆ శాఖల ద్వారా 15 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండల స్థాయిలో రాబోయే 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు ప్రణాళికలు రుపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో తనను కేంద్ర హౌసింగ్, అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీకి ఛైర్మన్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కమిటీలో అమృత్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు వుంటాయని, రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. వెనుక బడిన జిల్లా అయిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలన్నా విషయం పై ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని, అలాగే సిఎస్ఆర్ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీ రూపకల్పనలో జిల్లా అన్నీ రంగాలలో అభివృద్ధి ప్రధంలో ముందుకు వెళ్ళేల్లా, ముఖ్యంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని అందుకనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పై ఈ కార్యక్రమానికి హాజరైన ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు దామాచర్ల జనార్ధన రావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తమ అభిప్రాయాలను, సూచనలు తెలియచేసారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పరిశ్రమలు, జల వనరులు, ఆర్.డబ్ల్యూ. ఎస్., పర్యాటక శాఖలు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ ను సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్ షాప్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజనల్ సర్టిఫికేట్ పోయినది

ఒంగోలు మండలం కరవాది గ్రామానికి చెందిన బురుసు సుబ్బారావు అను నాకు సంబంధించిన ఇంటి ఒరిజనల్ డాక్యుమెంట్లు 28.3.2014న జిరాక్స్ నిమిత్తం ఇంటి వద్ద నుండి ఒంగోలు వచ్చి స్థానిక కోర్టు సెంటర్‌లో బైక్ పై వెళ్తున్న సమయంలో పోయినవి. సదరు డాక్యుమెంట్ నెంబర్ 1992 సంవత్సరంకు చెందినవి. దొరికిన వారు ఈ కింది చిరునామాకు తెచ్చి ఇవ్వగలరు.

ఇట్లు
బురుసు సుబ్బారావు
తండ్రి గురుస్వామి
డోర్ నెం. 3-36, రెడ్ల బజార్,
కరవది గ్రామం, ఒంగోలుమండలం,
ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్ : 9542852677

# ఆర్ఎస్‌యు లోకి వివిధ విద్యార్థి సంఘం నాయకులు చేరిక

## విద్యారంగ సమస్యల పరిష్కార సాధనకై ఉద్యమిద్దాం
## ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షుడు వెనుతుర్ల రవిశంకర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)
నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వివిధ విద్యార్థి సంఘంలో పనిచేసిన నాయకులు ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షుడు వెలుతుర్ల రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థులు అందరూ ఐక్యంగా చేయి చేయి కలిపి పోరాడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని విడుదల చేయకపోతే విద్యార్థులు పోషకాహారం అందగా అనేక రూపాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారు. నాయనమైన ఆహారం అందకపోవడం వలన విద్యార్థులు హాస్టల్ నుంచి ఇంటికి వెళ్లి మళ్లీ తిరిగి హాస్టల్కు రాకుండా చదువుకు దూరమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ విద్యారంగ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చినటువంటి ఏవైతే విభజన హామీలు ఉన్నాయో విభజన హామీలు సాధనకై విద్యార్థులు ఐక్యమై మన యొక్క విభజన హామీలు మనం పరిష్కరించుకునే విధంగా పోరాడాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని ఆ విధంగా చేయడం వలన విద్యార్థులు మరియు నిరుద్యోగులు ఇబ్బంది పడతారన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడినటువంటి విశాఖ ఉక్కు పరిశ్రమ ఈరోజు ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నించిందన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేసే కార్మికులు తీసేసిన వారిని వెంటనే మళ్ళీ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఆర్ ఎస్‌యు విద్యార్థి సంఘంలో చేరిన విద్యార్థి నాయకులను స్వాగతిస్తూ తీస్తున్నాము తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు సుకుమార్, సంతోష్, సిసింద్రీ, సోను, చక్రి, శివ, శంకర్, అశ్విన్, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## కోక కిషోర్ బాబు మృతదేహానికి నివాళులర్పించిన టిడిపి అధ్యక్షుడు కొమెర



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 8)
పట్టణంలోని 30వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త కోక కిషోర్ బాబు అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోర్ బాబు కుటుంబ సభ్యులకు టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయనతో పాటు మాచర్ల పట్టణ టిడిపి నాయకులు మాచర్ల బాబు, దేగల యాకోబు, కొమెర శీను, కొమెర సాంబ, దెరంగుల వెంకటేశ్, ఉపుతోళ దుర్గారావు, బత్తుల దుర్గారావు, బత్తుల లక్ష్మీనారాయణ, చల్ల హరి, తిరుమలకొండ జమ్మలయ్య, కొమెర శ్రీను, దేగల కమలాకర్, బత్తుల మల్లికార్జున, బత్తుల అమర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు కోక కిషోర్‌బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## న్యాయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు
### సీనియర్ న్యాయవాది కాట్రగడ్డ అరుణ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)
న్యాయ వ్యవస్థలో కూడా మహిళలకు సమానమని అవకాశాలు ఉన్నాయని వాటిని గుర్తించి తమ న్యాయపరమైన హక్కులు పొందాలని సీనియర్ న్యాయవాది కాట్రగడ్డ అరుణ అన్నారు. మంగళవారం కొత్తపట్నంలోని మండల పరిషత్ ఆవరణలో వెలుగు కార్యాలయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విధాన్ సే సమాధాన్' అనే కార్యక్రమంలో భాగంగా మహిళలకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక సీనియర్ న్యాయవాది ధనలక్ష్మి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దోపిడీ గురించి మరియు వాటి నివారణ కోసం యాజమాన్యాలు ఏర్పాటు చేయవలసిన సంఘాల గురించి బాల్యవివాహాలు వలన వచ్చే అనర్థాల గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు అందించే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల సిడిపిఓ ఫణి రాజకుమారి, విజయ కుమారి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు




(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 8)
పట్టణంలోని సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్, సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలంపాటి మాలాద్రి, సెల్ పాయింట్ మండల అధ్యక్షులు కే ప్రసాద్ , కార్యదర్శి మహేష్, కోశాధికారి ఏల్చూరి సాయి, ఉపాధ్యక్షుడు రాము , ఉప కార్యదర్శి ఎస్కే షబ్బీర్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సెల్ పాయింట్ అధినేతలు మాట్లాడుతూ సెల్ పాయింట్ యూనియన్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశారు. అంతేకాకుండా హోల్సేల్ వ్యాపారస్తులు యూనియన్ లో లేనివారికి సరకు అమ్మకూడదని ప్రధాన సమస్యగా తెలియజేశారు. ఫ్యాన్సీ షాపులు , ఇతరత్రా షాపులకు సెల్ ఫోన్ సామాన్లు ఇచ్చిన షాప్ యజమాని పై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ వర్కర్లు , షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకాల పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 8)
ఆశ్వయుజ శుద్ధ పంచమి మంగళవారం కంభాలపాడు శ్రీ అంకాల పరమేశ్వరి దేవస్థానం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజున శ్రీ అంకాలమ్మ తల్లి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థాన ప్రధాన పురోహితులు వెంకటరమణ శర్మ వేదమంత్రోచ్చారణలతో పూజ అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. గొంట్ల శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి దంపతులు, గోళ్ళ సురేష్, సుమవెల్లి దంపతులు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, విష్ణువర్ధిని దంపతులు ఉభయ దాతలుగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ దేవస్థానంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. నేలటూరి డిబ్బారెడ్డి, చిన్నా (వెల్డింగ్ షాప్), కల్లూరి రవికుమార్ రెడ్డి, ముద్దుల లక్ష్మీ కుమారి, శ్రీనివాసులు, జగన్మోహన్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు 30 మద్యం బాటిల్ స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 8)
మండల కేంద్రమైన ఉలవపాడు అలగాయపాలెం రోడ్డు వద్ద మంగళవారం వాకా గ్రామానికి చెందిన పొడి మేకల సాంబశివరావు మద్యం బాటిల్ అమ్ముటకు ప్రయత్నిస్తుండగా ఆ వ్యక్తిని ఎస్ఐ అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుంచి 30 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అంకమ్మ తెలిపారు. సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలలో ఏటీయం నిర్మాణానికి భూమిపూజ





(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 8)
సిఎస్‌పురం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో నూతన ఏటిఎం నిర్మాణానికి మంగళవారం కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ విశ్వనారాయణ షిండేతో కలిసి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి భూమిపూజ చేశారు. విద్యాసంస్థలలో ఏటిఎం ఏర్పాటుతో విద్యార్థులకు ,చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, ఉప సర్పంచ్ టి బాబురావు, కనిగిరి, సీయస్‌పురం కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్స్, విశ్వనారాయణ షిండే , సంజయ్ కుమార్ పసయత్ మేనేజర్ విజయ లక్ష్మి ,కళాశాల ఇంజనీర్ శ్రీనివాసులు,ఇరగని మాధవ రావు,జమకాల మాధవ,కొట్టే శ్రీను (మేస్త్రి), మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, ప్రొఫెసర్ బండారు బాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి హాస్పిటల్ పేద ప్రజల మన్ననలు పొందాలి
### వి మనోజ్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)
డాక్టర్ గండవరం జ్యోతిరెడ్డి ఎండి (గైనకాలజీ), వల్లూరి అనిల్ కుమార్ ఎండి (అనస్తీషియా) ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు, ఎస్2 మల్టిప్లెక్స్ రోడ్‌లో శ్రీ వైష్ణవి హాస్పిటల్ ప్రారంభోత్సవం, నూతన గృహప్రవేశం సందర్భంగా స్టోన్ హౌస్ పేటలోని విఎమ్ఆర్ జెనెరిక్ మందులు షాపు అధినేత వి మనోజ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులను ఉపయోగించి నెల్లూరు, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పేదలకు అతి తక్కువ ధరలో వైద్యం అందించి పేదల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## బాల త్రిపురసుందరీదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 8)
దేవి నవరాత్రుల సందర్భంగా త్రిపురాంతకంలోని శ్రీమత్ బాల త్రిపురసుందరి దేవి అమ్మవారిని మంగళవారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆయన సతీమణి శిద్ధా లక్ష్మీ పద్మావతిలు దర్శించుకున్నారు. ముందుగా త్రిపురాంతకంలోని శివాలయం దేవస్థానంలో అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం త్రిపురసుందరీ ఆలయంలో ఉన్న శ్రీమత్ బాల త్రిపురసుందరిదేవి అమ్మవారి ఆలయంలో అభిషేకం, కుంకుమ అర్చన జరిపించారు. ఆలయ అధికారులు శిద్దా రాఘవరావు, వారి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.







## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో పావని

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)



ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్పేట మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆత్మకూరు నూతన ఆర్డీవో గా నియమితులైన బి.పావని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడకు విచ్చేసిన రైతులతో వారి యొక్క సమస్యలను సావధానంగా విని, త్వరితగతన సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్ల అలంకారంలో కనువిందు చేసిన
# శ్రీ వాసవి అమ్మవారు, పార్వతి దేవి అమ్మవారు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 8)

దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు అరవ రోజు నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం అమ్మవారు శ్రీ మహా లక్ష్మీ తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు.దేవి

**శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు**
**శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు**
**మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో**
**కరెన్సీ నోట్ల అలంకరణ, అష్ట లక్ష్మీతో కొలువైన అమ్మవారు**
**విశేష పూజలు నిర్వహించిన మాజీమంత్రి**
**శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు**
**అమ్మవారిని తిలకించేందుకు తరలి వచ్చిన మహిళా భక్తులు**



శరన్నవరాత్రులు సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. రూ.6,52,000 నోట్లతో అలంకరించిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరిదేవిని, పార్వతిదేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అష్టలక్ష్మీ అమ్మవార్లతో కొలువైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రులు సందర్భంగా క్షేత్రంలో కొలువైవున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో అష్టలక్ష్మీ దేవతలతో కొలువయ్యారు. శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు, పంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు, శ్రీ చక్రార్చన, ఉభయదాతలతో వాసవి మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం,శ్రీ నగరేశ్వరస్వామి వారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమం, శ్రీ చక్రార్చన నవావరణ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం విద్యుత్ దీపాలతో, వివిధ పుష్పాలతో అలంకరించారు. బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఉగ్ర

**కనిగిరి మున్సిపాలిటీకి త్వరలో రామతీర్థం సాగర్ నీరు**
**చినారికట్ల వద్ద పంప్ హౌస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 8)

రామతీర్థం సాగర్ నీరు కనిగిరి మున్సిపాలిటీకి నెల రోజుల్లో రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. చినారికట్ల వద్ద గల పంప్ హౌస్‌ను ఆయన పరిశీలించారు. గత 3, 4 ఏళ్లుగా కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది. సాగర్ నీరు దర్శి కెనాల్ నుంచి చినారికట్ల పంప్ హౌస్ ద్వారా కనిగిరి మున్సిపాలిటీకి నీటి సరఫరా జరిగేది. గత కొన్నేళ్లుగా ఈ పథకం నిలిచిపోగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టి సారించారు. చినారికట్ల వద్ద గల పంప్ హౌస్ మోటార్స్ మరియు పైప్ లైన్ పనులు చేపడుతున్నారు. 2 నూతన మోటార్లు ఏర్పాటు చేశారుఇప్పటి వరకు పునుగొడు రోడ్డులో గల పంప్ హౌస్ నుంచి మున్సిపాలిటీ కి నీటి సరఫరా చేస్తున్నారు. చినారికట్ల పంప్ హౌస్ మరియు పైప్ లైన్ పనులు పూర్తి అయితే కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీరు సరఫరా జరుగుతుంది.

## 10 నుంచి శ్రీగిరిలో శరన్నవరాత్రి ప్రత్యేక కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 10,11,12 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు వెల్లడించారు. ఈ నెల 10 వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు శ్రీవారికి తులసి దళాలతో సహస్రనామార్చన, సాయంత్రం 7 గంటలకు హనుమంత వాహన సేవ, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే ఆధ్యాత్మిక ప్రసంగం జరుగుతాయి. 11వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం, సహస్రనామార్చన, సాయంత్రం ఏడు గంటలకు శ్రీవారికి ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతాయి. 12వ తేదీ శనివారం ఉదయం శ్రీవారికి తోమాల సేవ , సహస్రనామార్చన, సాయంత్రం ఆరు గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం , అద్దంకికి చెందిన స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయి. భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

# చేజర్ల మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 8)

మండల కేంద్రం చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరగవలసిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో విజయలలిత తెలిపారు. వివరాలలోకి వెళితే చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 8వ తారీకు మంగళవారం ఉదయం 11 గంటలకు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపడం జరిగిందని, కానీ అదే రోజు ఆ సమయానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ వారి వీడియో కాన్ఫరెన్స్ ఉండడంతో 11 గంటలకు జరపవలసిన సర్వసభ్య సమావేశం 12 గంటల 30 నిమిషాలకు మొదలైంది. కానీ అప్పటికే మండలంలోని మొత్తం పదిమంది ఎంపీటీసీలకు గాను ఆరుగురు ఎంపీటీసీలు హాజరై వారిలో ముగ్గురు ఎంపీటీసీలు(తూర్పు కంభంపాడు, పుట్టుపల్లి, పాడేరు) సీనియర్ అసిస్టెంట్ సమక్షంలో అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసి సర్వసభ్య సమావేశం లేటు అవుతుందని కారణంతో ఆ ముగ్గురు ఎంపిటిసిలు అక్కడి నుంచి వెళ్ళిపోయినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశం మొదలయ్యే సమయానికి సమావేశ హాల్ నందు ముగ్గురు ఎంపీటీసీలు( చేజర్ల, నాగుల వెల్లటూరు, తూర్పు పల్లి) మాత్రమే హాజరై ఉన్నారు. సర్వసభ్య సమావేశంలో మొదట చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని చేజర్ల మరియు చిత్తలూరు పీహెచ్సీలకు సంబంధించిన డాక్టర్లు గిరీష్, జ్యోతిల మరణించినట్లు వారికి నివాళీగా రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా సమావేశ మందిరంలోని సభ్యులను కోరడం జరిగింది అనంతరం సమావేశానికి హాజరైన వారిలో వావిలేరు గ్రామ సర్పంచ్ కనీసం నాలుగురు ఎంపీటీసీలు లేని యెడల సర్వసభ్య సమావేశం జరపరాదు అంటూ సమావేశానికి ఎటువంటి సంబంధం లేని అధికార పార్టీ టిడిపి కార్యకర్తలతో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో విజయ లలితపై కోపోద్రిక్తులై గట్టి గట్టిగ మాట్లాడుతూ నిలదీశారు. అలా వారు మాట్లాడడంతో ఎంపీడీవో విజయ లలిత మాట్లాడుతూ ఇద్దరు లేదా ముగ్గురు ఎంపీటీసీ లతో సర్వసభ్య సమావేశం జరపడానికి తావు లేదని కానీ మొత్తం ఆరు మంది ఎంపీటీసీలు హాజరై రిజిస్టర్ లో సంతకం చేసి ఉన్నారని తెలిపినప్పటికీ అధికార టిడిపి కార్యకర్తలు ఆమెతో వాగ్వాదానికి దిగినట్లు అదే సమయానికి మరో( ఏడవ) ఎంపీటీసీ(నెర్నూరు) అక్కడికి వచ్చినప్పటికీ సమయానికి రాలేదు కనుక ఆ ఎంపీటీసీని పరిగణలోకి తీసుకోకూడదని ఎంపీడీవో తో వారించినట్లు అదే విషయమై జిల్లా ఉన్నత స్థాయి అధికారి జడ్పీ సీఈఓ కు ఎంపీడీవో విజయ లలిత ఫోన్ చేయగా వేరే కాల్ లో మాట్లాడుతున్నారని రావడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

## పోక్సో కేసులో జైలుకెళ్లి వచ్చిన వ్యక్తి ఆత్మహత్య



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 8)

మండలంలోని సిద్ధినాయునిపల్లిలో రుద్రపాటి చిన్న వెంకట చెన్నయ్య (70) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు గతంలో ఫోక్సో కేసులో జైలుకెళ్లి వచ్చాడు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

## శీ మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 8)

మంగళవారం చీమకుర్తి గ్రామంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు వెలిసియున్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి అలంకరణ శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. దేవీ నవరాత్రుల్లో ఆరువ రోజైన నేడు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఆ జగజ్జనని కరుణా కటాక్షం ప్రజలందరిపై ఉండి, కష్టాల చీకట్లు తొలిగిపోవాలని కోరుకుంటున్నట్లు ఉదయదాతలు కొండవీటి ప్రసాద్,రామాదేవిలు తెలిపారు

## సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి'




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 8)

గ్రామాల్లో పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం ఇన్ఛార్జ్ ఎంపీడీఓ భాగ్యవతి వివిధ శాఖల అధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆమె కోరారు. అనంతరం ఉప ముఖ్యమంత్రితో వీక్షణ సమావేశం జరిగింది. మార్కాపురం పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ జాతి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల అభివృద్ధికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, మొదలగు పనుల గురించి గ్రామీణ సహాయక సిబ్బందికి ఎంపీడీవో భాగ్యవతి దిశ నిర్దేశం చేసి అనంతరం టెలి కాన్ఫరెన్స్ కాల్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పెంపొందేలా బోధన ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 8)

విద్యార్థులకు పాఠ్యంశాల భోదనతో పాటు జనరల్ నాలెడ్జి పెంపొందేలా భోధన వుండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో జరిగిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం పరిస్థితి, 2024-25 సెషన్ కోసం అడ్మిషన్ మార్గదర్శకాలు, తరగతుల వారీగా విద్యార్థుల నమోదు, సిబ్బంది మంజూరు, ఖాళీ పోస్టుల వివరాలు, గత కమిటీ సమావేశం ఎజెండా వివరాలు, తీసుకున్న చర్యలు, ప్రస్తుత కమిటీ సమావేశం ఎజెండా వివరాలు, తదితర అంశాలను కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం మనీష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు పాఠ్యంశాల భోదనతో పాటు జనరల్ నాలెడ్జి పెంపొందేలా భోధన ఉండాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేలా విద్యార్థులను తీరిచిదిద్దాలసిన భాద్యత మీ పై ఉందన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు విద్యార్థుల్లో గ్రూప్ యాక్టివిటీస్ ను పెంపొందించాలన్నారు. పిల్లల్లో వున్న సృజనాత్మకతను గుర్తించి అందుకనుగుణంగా భోధన వుండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాల పక్కనే అందుబాటులో ఉన్న ప్లే గ్రౌండ్ కోసం భూమి కేటాయింపు విషయమై పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రీయ విద్యాలయం కమిటీ సభ్యులు స్టెప్ సిఈఓ లోకేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, ఒంగోలు రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ప్రకాష్ బాబు, జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి, ఒంగోలు కేంద్రీయ విద్యాలయం రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్‌రావు, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ ఇంజనీర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.





## మేము మీలాంటి ప్రభుత్వ ఉద్యోగులమే సచివాలయ సిబ్బంది

**విజయనగరం కమిషనర్ నల్లనయ్య**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

సచివాలయ ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అసోసియేషన్, గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏపీ జేఏసీ అమరావతి అసోసియేషన్‌లు పూర్తిగా ఖండించారు. సేవా దృక్పథం తో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులపై ఇలాంటి అసభ్యకర పదజాలం వాడుతూ వారి గౌరవ మర్యాదలు, ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా వారు మాట్లాడిన తీరు ప్రతి సచివాలయ ఉద్యోగిని కూడా కవేసింది. ఈ సందర్భంగా అధికారులను ఈరోజు ఏపీ శ్వాస మూడు వినయపూర్వక అభ్యర్థనలను చేశారు. పనిచేసే ప్రదేశాలలో తోటి ఉద్యోగులను గౌరవంతో మర్యాదతో సంబోధిస్తూ పని చేసినట్లయితే మరింత ఉత్సాహంగా పనిచేసేటువంటి అవకాశం ఉంటుంది. ర్యాంకులు, టార్గెట్లు పేరుతో సచివాలయ ఉద్యోగులను ఈరోజు మానసిక ఒత్తిడికి నేటి వేస్తున్న తీరు చాలా బాధాకరం. దీనివలన ఎంతమంది ఆరోగ్య సమస్యలు, తొందరపాటులో యాక్సిడెంట్లు జరిగే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. స్మూత్ అడ్మినిస్ట్రేషన్ జరిగే విధంగా ప్రభుత్వ పెద్దలను అధికారులను ఈ సందర్భంగా వినయ పూర్వక అభ్యర్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌డబ్ల్యూఏఎస్‌ఏ జనరల్ సెక్రటరీ చైతన్య అట్లూరి, ఏపీ మెంబెర్స్ పాండురంగా, బెల్లం కొండ, మట్లే బాలరాజు, దారా సురేశ్ బాబు, ఝాన్సి, లక్ష్మి, రమేష్, మల్లికార్జున, ఖలీద్, తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర అభివృద్ధికి ప్రణాళిక

**వివిధ రంగాలకు చెందిన మేధావుల సలహాలు, సూచనలతో జిల్లా అభివృద్ధి వేగవంతం**
**జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎస్సీ కాలనీవాసుల సమస్య పరిష్కరించేందుకు చర్యలు**
**నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల విస్తృత తనిఖీలు చేపట్టాలి**
**విజన్ స్వర్ణాంధ్ర 2047 సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 8)

బాపట్ల జిల్లా బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన "విజన్ స్వర్ణాంధ్ర 2047" సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం రూపకల్పనలో భాగంగా వచ్చే ఐదేళ్లకు జిల్లా స్థాయి దార్శనిక పత్రం రూపకల్పనకు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన మేధావుల అభిప్రాయ సేకరణ, సలహాలు సూచనలతో జిల్లా అభివృద్ధిని వేగవంతం చేసి అభివృద్ధి చెందిన జిల్లాగా నెలకొల్పేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. చంద్రబాబ నాయకత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గం నుండి వచ్చిన పలు గ్రామాల ప్రజల వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ హైవే పరిధిలో భూములు కోల్పోయిన కొటికలపూడి,జాగర్లమూడి వారి పాలెం గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించడంలో జాప్యం జరిగిందని యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నామ్ రోడ్డు పరిధిలోని చక్రాయపాలెం,గోపాలపురం,ఏల్చూరు గ్రామాలలో నామ్ రోడ్డు నిర్మాణం కోసం భూమి కోల్పోయిన రైతులకు మద్దతు ధర అందేలా నామ్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. కొరిశపాడు మండలం తిమ్మన పాలెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎస్సీ



కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారి పరిధిలోని జాగర్లమూడి వారి పాలెం, భగవాన్ రాజుపాలెం, గ్రామాలలో ఇరువైపులా మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో డిఏపీ సహా ఇతర ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నా, కొంతమంది డీలర్లు కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా రైతులపై మోయలేని భారం పడుతుందని,అధికారులు నకిలీ విత్తనాలు ,ఎరువుల పట్ల విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయితీపై పరికరాలు అందించాలన్నారు.

## దాసలపల్లిలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 8)

మండలంలోని కూటగుండ్ల ఆర్ బి కే పరిధిలోని దాసలపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా కంది , నిమ్మ చెట్లలో ఉన్న సమస్యలని తెలుసుకొని వాటికి సంబంధించిన జాగత్త చర్యలు చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే. వి రమణ, ,హార్టికల్చర్ అధికారి అంజలి, ఎంఐఏఓ పి సత్య ప్రసాద్, అక్రం, టిడిపి గ్రామ అధ్యక్షుడు గట్ల కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## చెంగాళమ్మ తల్లిని దర్శించుకున్న అఖిల భారత హిందూ మహాసభ పార్టీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 8)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సూళ్లూరుపేట గ్రామంలో వెలసిన శ్రీచెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి , దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమీషనర్ ను అఖిల భారత హిందూ మహాసభ పార్టీ నాయకులు దేవస్థానం కార్యాలయం నందు నేడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సహాయ కమీషనర్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో తిరుపతి జిల్లాలోని చాలా గ్రామాల్లో భజన కేంద్రాలను బలోపేతం చేయడానికి హిందూ మహాసభ పార్టీ పని చేస్తోందని, దేవదాయ ధర్మాదాయ శాఖ దేవాలయాల్లో ఆ భజన బృందాలు భజనలు చేయడానికి అవకాశం కల్పించాలని కోరినట్లు, దీనికి కమీషనర్ సానుకూలంగా స్పందించారని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ మహాసభ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలవరపు కార్తికేయ, సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షుడు నాగూర్, చిట్టమూరు మండలం అధ్యక్షుడు వెంకయ్య, సర్వేపల్లి నియోజకవర్గం అధ్యక్షులు రాధాకృష్ణయ్య, విడవలూరు మండలం అధ్యక్షుడు శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ కూటమికి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 8)

జమ్ము కాశ్మీర్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘనవిజయం సాధించడం దేశ ప్రజలకు గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ సయ్యద్ జావీద్ అన్వర్ మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ మల్లికార్జున గర్గే నేతృత్వంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగాలని సయ్యద్ జావీద్ అన్వర్ ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో దేశమంతటా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. మంగళవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల్లో , షాపుల్లో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ,షాప్స్ పై ప్రతి నెల తనిఖీలు నిర్వహించి పరిశ్రమల షాపుల యజమాను లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో షాపుల్లో బాలికల బాల కార్మికుల పనిచేస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత అధికారులు యజమానులకు భారీ స్థాయిలో అపరాధ రుసుములు విధించాలని ఆయన అధికారులు సూచించారు. పరిశ్రమల్లో గుర్తించిన బాల కార్మికులను వారిని శిశు గృహాలకు చేర్చాలని ఆయన తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, బడి మానిన పిల్లల వివరాలను తీసుకొని స్వయంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన సర్వేలో ఉన్న బాల కార్మికుల వివరాలను తనిఖీలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లాసాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వరరావు, మహిళ శిశు సంక్షేమ శాఖ డిసిపిఓ లు సమత, సుమతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కవిత రెడ్డి, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 8)

నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని శివారు ప్రాంతాలైన కాశిరెడ్డి కాలనీ దేవాంగనగర్ తదితరులు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీ దేవాంగనగర్ టకారి పాలెం ప్రాంతాల్లో వార్డు ప్రజలు నీటి సమస్య ఏర్పడి చాలా ఇబ్బంది పడుతున్నారని గుర్తించి ఇంటింటికి పైపు లైన్స్ ద్వారా శాశ్వత నీటి పరిష్కారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గతంలో విద్యుత్ అంతరాయం వలన సరియైన సమయాల్లో ప్రజలకు నీరు అందించలేక పోవడం జరిగింది. ప్రస్తుతం విధ్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సౌకర్యం ద్వారా ప్రజలకు నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో ఘనంగా దసరా నవరాత్రులు

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 8)

కంభం పట్టణంలో దసరా నవరాత్రులు ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈ నవరాత్రులలో భాగంగా మంగళవారం కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనవి ిచ్చారు. అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



## ఎపిఎస్ఆర్టీసి సీనియర్ సిటిజన్ రాయితీపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 8)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న టిక్కెట్ ఛార్జీలలో 25% రాయితీ పై మంగళవారం వృద్ధులకు అవగాహన కలిగించిన పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎ.పి ఎస్.ఆర్.టి.సి ద్వారా బస్సులలో అందిస్తున్న ఈ సదుపాయాన్ని కోరుకునే సీనియర్ సిటిజన్‌లు తమ ఆధార్ కార్డ్, సీనియర్ సిటిజన్ ఐడి కార్డ్, పాన్‌కార్డ్, ఓటర్ ఐడి కార్డ్, పాస్‌పోర్ట్ లేదా రేషన్ కార్డ్ వీటిలో ఏదైనా ఒకటి జిరాక్స్ కాకుండా ఒరిజినల్ కార్డులు, డిజిటల్ రూపంలో తప్పనిసరిగా బస్సులో ఉన్న కండక్టర్, డ్రైవర్ లకు చూపించి రాయితీ పొందగలరని అవగాహన కలిగించారు.

## ఇంద్ర ఏ సి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 8)

జపొదిలి ఆర్టీసీ బస్టాండ్లో నూతన ఇంద్రా ఏ సి బస్సులను మంగళవారం రాత్రి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఇంద్ర నూతన బస్సులను ఆయన స్వయంగా నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొదిలి ప్రాంత ప్రజలందరూ అన్ని సౌకర్యాలు ఉన్న ఈ నూతన ఇంద్ర బస్సులను వినియోగించుకోవాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని సుఖ వంతమైన ప్రయాణం చేయాలని ఆకాంక్షించారు.





# పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలు నిర్వహించాలి

## 14 నుండి 21వ తేదీ వరకు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

రాష్ట్రంలో ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. పల్లె పండుగ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చెక్ డ్యాములు, వాటర్ షెడ్లు, నీటి కుంటలు, సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రైన్లు, పంటకాలువలకు సంబంధించిన పనులను చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు జాతీయ ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టాలన్నారు. పల్లెపండుగ పంచాయతీరాజ్ వారోత్సవాల్లో జాతీయ ఉపాధి హామీ పనులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేపట్టాలన్నారు. పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలలో చేపట్టే పనులన్నీ కూడా నాణ్యతతో చేపట్టాలని ఆయన సూచించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన పనులన్నీ కూడా జనవరి నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పల్లె పండుగ పంచాయతీ రాజ్ వారోత్సవాలు కార్యక్రమాల్లో చేపట్టే పనులన్నింటిని కూడా గ్రామ పంచాయతీలో ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు నిర్వహించ డానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 57.73 కోట్ల రూపాయలతో ఒక వెయ్యి తొమ్మిది పనులు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పనులు చేపట్టడానికి ఇసుక మరియు సిమెంట్ కొరతలేదని ఆయన చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులన్నీ జనవరి నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, పంచాయతీరాజ్ ఎస్.ఇ అశోక్ ,జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ వెంకటరమణ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 8)







స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెంట్ విభాగపు ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అన్నా రాంబాబు పాల్గొని మాట్లాడుతు ముందుగా మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలానే ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు కూడా విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలని కోరారు. అలానే మా కళాశాలలో ఉన్నటువంటి ప్రతి ఫెసిలిటీ ని ఉపయోగించుకోవాలని తెలిపారు, ప్రతి ఒక్కరు కూడా ఒక ప్లానింగ్, ఒక పద్దతి లో ఉండి మంచి ఉత్తీర్ణత సాధించి, చదువు చెప్పించిన మాకు, మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, అలానే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని,సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 8)

మండలంలోని ఫ్రీ హోల్డ్ భూములను జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు మంగళవారం భూములను పరిశీలించటం జరిగిందని డిప్యూటీ కలెక్టర్ మరియు ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ యం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫ్రీ ఓల్డ్ భూములు పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మర్రిపూడి తహార్దార్ కార్యాలయంలో తిప్పలదేవుపల్లి, సన్నమూరు గ్రామాల రెవెన్యూ రికార్డులను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు,గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రక్రియ గతంలోనే ప్రారంభమైందని ఆఫ్రీ హోల్డ్ భూములను వారి వారి అవసరాల నిమిత్తం అమ్ముకున్నట్లు రిజిస్ట్రేషన్ ద్వారా తెలిసింది, అమ్మిన రైతులు కొనుగోలు చేసిన రైతులను విచారించి ఆయా భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు రావడం జరిగిందని తెలిపారు,మండలంలో 102:35 సెంట్లు భూములు ఫ్రీ హోల్డ్ కింద ఆయా గ్రామాల రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు,సన్నమూరు,తిప్పల దేవుపల్లి గ్రామాల్లోని భూములను విక్రయాలు జరిపిన రైతులను విచారించడం జరిగిందని తెలియజేశారు,జిల్లాలో పెద్ద అరవీడు,మర్రిపూడి మండలాలకు విచారణ అధికారిగా నియమించడం జరిగిందని డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట మర్రిపూడి తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్ లలో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండిరగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయరహదారిపై ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని, హైవే ఎంట్రన్స్, ఎగ్జిట్స్ పాయింట్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహనదారులు హెల్మెట్లు ధరించేలా చూడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్స్ పాయింట్లు వద్ద సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖ కూడళ్ల వద్ద హోర్డింగ్‌లు, బ్యానర్లు లేకుండా చూడాలని, ఎవరైనా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లలో అవసరమైనచోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అన్నిచోట్లా లైట్లు తప్పకుండా పనిచేసేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 350మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ప్రమాదాలకు కారణాలను క్షుణ్ణంగా తెలుసుకుని భవిష్యత్‌లో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని రోడ్డుభద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అధిక లోడుతో వెళుతున్న ఆటోలను కట్టడి చేయాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు-తడ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న 6 లైన్ల రహదారికి అనుసంధానంగా సర్వీసురోడ్లను కూడా ప్రతిపాదించాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. వాహనదారులు విశ్రాంతి తీసుకునేలా హైవేపై ఎంపిక చేసిన ప్రదేశాల్లో 5 నుంచి 10 ఎకరాల స్థలంలో పెట్రోలు బంకు, డ్రైవర్ల విశ్రాంతి గదులు, హోటళ్లు, పార్కింగ్ (వే సైడ్ అమినిటీస్) మొదలైన సౌకర్యాలు అన్ని ఒకేచోట కల్పించేలా కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గత సమావేశంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటుచేసి పోలీసు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ-డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తిచేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమ్మరిటన్ అవార్డులు అందించాలని, ఆగస్టు 15, జనవరి 26 వేడుకల్లో కూడా వారిని సత్కరించేలా ప్రతిపాదించాలని సూచించారు. ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా తొలగించిన స్పీడ్ బ్రేకర్లు మళ్లీ ఏర్పాటుచేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని సిటీ ప్లానర్‌కు సూచించారు. ఈ సమావేశంలో డిటిసి చందర్, ఆర్‌టివోలు శ్రీచందన, సుధాకర్‌రెడ్డి, నాగలక్ష్మి, డిఎస్పీ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ అధికారులు విద్యాసాగర్, సుడాన్ సు, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఆర్ అండ్ బి ఎస్‌ఈ గంగాధర్, డిపివో శ్రీధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కొండా శేఖర్‌రెడ్డి, ఒమ్మిన సతీష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.




# మాగుంట కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ పార్లమెంట్ సభ్యులు కెవిపి రామచంద్రరావు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

స్వర్గీయ మాగుంట పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. మంగళవారం నెల్లూరులోని వారి స్వగృహంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్రరావు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు కలిసి పరామర్శించి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పొలంబడి పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 8)

మండలంలోని ధర్మవరం, వెంకట కృష్ణాపురం రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మర్రిపూడి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు.వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.ధర్మవరం మరియు వెంకట కృష్ణాపురం గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలకు చీడపీడ నివారణ చర్యలు మరియు వరి లో కూడా చీడ పీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ , అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె స్టీఫెన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 8)

పొదలకూరు మండలం, చెన్నారెడ్డిపల్లి గ్రామస్తులైన వాసంకి ఏసన్న వారి కుటుంబ సభ్యులతో బైక్ లో వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. వారు ఆత్మకూరులోని వంద పడకల హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు దావా పెంచలరావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com